కులమతాల ముసుగులో తన్నుకుచచ్చే మనుషులకు బుద్ధి చెప్పినదెయ్యం కథ?

గంటి రమాదేవి
కథ

# దయ్యం బుద్ధి

ఊరంతా భయంతో గజగజ వణుకుతోంది.

రాత్రి చీకటి పడడంతో ఎవరూ ఇళ్ళల్లోనుంచి బయటకు రావడంలేదు.

కృష్ణయ్య పొలంలో దయ్యం తిరుగుతోంది. అది తలచుకుంటే వూర్లోకి రావడం ఎంతసేపు?

కృష్ణయ్య చావు చాలా దారుణంగా సంభవించింది. ఆ రాత్రికి ఇంటికి రావలసిన కృష్ణయ్య రాలేదు. రక్తంతో తడిసిన బట్టలు పొలంలో దొరికాయి. శవం దొరకలేదు. హంతకులు శవాన్ని మాయం చేశారు. రక్తం ఎండిపోయి నల్లగా అంటుకున్న గొడ్డలి పొలంలో దొరికింది.

శిలాపూర్లో ఆరునెలల నుండి పరిస్థితి బాగులేదు. ఈ ఆరునెలల్లో ముగ్గురు మర్డర్ చెయ్యబడ్డారు. వాళ్ళ శవాలు పిల్లకాలువలోనో, పొలం గట్టు మీదో దొరికేవి. పదిమంది మీద హత్యా ప్రయత్నం జరిగింది.

ఇవన్నీ కృష్ణయ్య దయ్యాన్ని చూడకముందు అంటే అది కనపడక ముందు.

రామనారాయణ కూతురు శ్యామల స్కూలుకెళ్ళి వస్తూ వుంటే దానియేలు, చిన అప్పారావు ఏడిపించారుట. రామనారాయణ కొడుకు, వెంకట సూర్యనారాయణ వాళ్ళతో కలబడ్డాడు. కొట్టుకున్నారు.

పది రోజుల తర్వాత వెంకట సూర్యనారాయణ పొలంలో వుండగా అతని తల పగులగొట్టారు ఎవరో చీకటి మాటున. రామనారాయణ మనుష్యుల్ని పంపాడు చిన్న అప్పారావును, దానియేలును చితకబాదమని.



వాళ్ళు దొరకలేదు.

సంక్రాంతి పండక్కి రామనారాయణ పెళ్ళాంతో సహా సినిమాకు వెళ్ళాడు.

బెంచీ టిక్కెట్టు కొనుక్కొని లోపలికెళ్ళారు ఇద్దరూ. సినిమా హాలు చీకటిగా వుంది. ఇంటర్‌వెల్‌లో లైట్లు వేశారు. ఆ వెలుగులో రామనారాయణ ప్రక్కన చూసి వులిక్కిపడ్డాడు.

దానియేలు అన్న సత్యవరప్రభు కూర్చుని వున్నాడు.

"ఎదవ సినిమా! ఛీఛీ—" అని చీదరించుకుంటూ వెళ్ళిపోయాడు రామనారాయణ.

సత్యవరప్రభుకు తల తీసేసినట్టయింది. అతనొక గవర్నమెంటు ఆఫీషియల్.

"ఇల్లిటరేట్ కంట్రీ బ్రూట్స్—" అని గట్టిగానే తిట్టాడు.

"ఏంట్రా ఎదవా కూశావ్" — చొక్కా పట్టుకున్నాడు ప్రభువి రామనారాయణ.

సినిమా మొదలవటంతో ఆ దెబ్బలాట అక్కడితో ఆగిపోయింది.

వారంరోజుల తర్వాత చినఅప్పారావు శవం పొలం గట్టుమీద కనపడింది. జనం వూహించారు అది ఎవరి పనో!

వెంకట సూర్యనారాయణ మూడురోజులయింది ఆసుపత్రి నుంచి విడుదలయి.

ఊరు భగ్గుమంది—

దాని మీద కులాల అగ్గిలం వేశారు. అది మంట మండింది.

ఆ మంటల్లో రామనారాయణ పంటకుప్ప తగలడిపోయింది.

ఆవేళ, ఆయన కూతురు శ్యామల ఏడుస్తూ వచ్చింది స్కూలు నుంచి.

స్కూలు నుంచి వస్తూ వుంటే బలవంతం చేసారని, వాళ్ళు బహుశా చినఅప్పారావు తమ్ముళ్ళని చెప్పింది.

హత్య కన్నా ఎక్కువ వుడికించేది ఇటువంటివే.

"ఒరేయ్ ! మా ఆడోళ్ళ మీద చెయ్యేస్తావ్రా. మీ ఆడంగులను వదలంరా" అన్నారు రామనారాయణ కులంవాళ్ళు.

ఆ రాత్రి ఆ వూర్లో మారణహోమమే జరిగింది.

గుడిసెలు అంటుకున్నాయి.

ఆస్తులు బుగ్గయ్యాయి. అధికంగా నష్టపోయింది ఆడవాళ్ళే. ప్రాణం కోసం పారిపోయారు మగాళ్ళు. మానం కోసం మంటలో దూకారు ఆడవాళ్ళు.

తెల్లారేసరికి, బూడిదగా మారిన ఇళ్ళు. సజీవంగా కాలిపోయిన శరీరాలు.

అప్పుడే ఒక కొత్త పిడివాదం మొదలయింది. మాటల్లో మతం చోటు చేసుకుంది. కులాలతోనే కుతకుతలాడిపోతున్న వూరు, మతం కలగజేసుకోవడంతో మాడి మసిబొగ్గయిపోయింది.

కులమన్నా, మతమన్నా కనీసం గౌరవం కూడా లేని గుంటనక్కలు, మెయిన్ స్టేజిమీద కొచ్చేసాయి.

అవి నిరాహారదీక్షలు చేసాయి. స్టేట్‌మెంట్లిచ్చాయి. అన్యాయాలను పోరాడే పత్రికలు బలహీనవర్గాల మద్దతంటూ హెడ్డింగులు పెట్టి రాసేసాయి.

శిలాపురం వాళ్ళకి తెలీదు—

తమ మీద సింపతీ కురిపిస్తున్న నాయకులు — తమకు ఓటు లేదని తెలియగానే నీటి ఆవిరి గాలిలో కలిసిపోయినట్టు కలిసిపోతారని.

మసాలా హెడ్డింగులు లేకపోతే సదరు పత్రికలు, ఆ వూరి పేరు కూడా గుర్తుంచుకోవని.

అప్పుడు కనిపించింది కృష్ణయ్య దయ్యం !

పొలాల్లో తిరుగుతూ!

జనం వణికిపోయారు!

అందరికీ ప్రాణభయం పట్టుకుంది—

ఆ దయ్యం మామూలు దయ్యం కాదు. పగ, ప్రతీకారం తీర్చుకోవడం కోసం కాచుకునున్నది. ఎవరో దానికి హాని చేశారు! వాళ్ళను చంపుతుంది. ఉహు — వాళ్ళని మాత్రమే చంపుతుందని ఏమిటి గ్యారంటీ — మనిషికున్న 'బుద్ధి' దానికుంటుందా?

దానిది 'దయ్యం తెలివి' కదా. దానికి మంచీ చెడూ తెలీవు. ఎవరు కనుపిస్తే వాళ్ళని పీక్కుతింటుంది.

'శిలాపురం' అసలు 'శిలువ పురమని' చారిత్రక ఆధారాలు వెతుకుతున్న జనం కృష్ణయ్య దయ్యం రావడంతో అది మర్చిపోయారు.

చినఅప్పారావు, దానియేలు, శ్యామల, వెంకట నారాయణ సంగతి మర్చిపోయారు.

ఆ చిన్నవూర్లో ఇంతవరకు ప్రపంచ యుద్ధం జరిగింది. ఇప్పుడు కళవళ పడిపోతూ వుంది.

ఆటంబాంబు బాబులాటి మరో వార్త ఆ ఉదయం బద్దలయింది.

కృష్ణయ్య దయ్యం — నిజం దయ్యం కాదు!

అతనే ఆ వేషం వేసాడు!

"వెధవ ఎంత మోసం చేశాడు! హడల గొట్టి చంపావు కదరా! నీ ముహం మండా! ఇప్పుడు నిజంగా నిన్ను చంపుతాం" జనం ఆగ్రహంగా అనుకొన్నారు.


ఒక క్షణం ఆలోచించారు.

కృష్ణయ్య న్యూట్రలిస్టు. ఎవరిలోనూ చేరలేదు. మరి ఏం జరుగుతుందని దయ్యం నాటకం ఆడాడు.

ఊర్లో యువకులు కృష్ణయ్య పెడరెక్కలు విడిచి కట్టి రచ్చబండ దగ్గరకు ఈడ్చుకు వచ్చారు. జనం గుమిగూడారు?

"కాటికి కాళ్ళు చాచుకుని, నీకిదేం పొయ్యేకాలం కృష్ణయ్యా — నిజం చెప్పు — ఎందుకిలా చేసావ్?" జనం నిలదీశారు.

స్టెప్స్!



మాస్టారు విద్యార్థులతో సీరియస్‌గా చెప్పారు "రేపు మీరంతా లెక్కలు స్టెప్స్‌లో చూపించాలి. అర్థమైందా?"

"స్టెప్స్ మాకు రావు కదండీ" అన్నారు విద్యార్థులు.

"ఇప్పుడు వేసి చూపిస్తాను కదరా!"

"లెక్కలు చేశారుగాని స్టెప్స్ ఎక్కడ వేశారు!

"...!?!"

—పి. లింగరాజు (మచిలీపట్నం)

కృష్ణయ్య నీరసంగా నిలబడ్డాడు. అందరి కి దండం పెట్టాడు. బలహీనమైన గొంతు తో ఇలా చెప్పాడు.

"నేను దయ్యాన్ని కాదు — నన్ను దయ్యం పట్టింది. ఇన్నాళ్ళూ నాకు నా మతిలేదు. ఇవన్నీ దయ్యం బుద్ధులే అదే నా చేత ఈ నాటకం ఆడించింది"—

"వివరంగా చెప్పు" జనం ఆవేశంగా అరిచారు.

కృష్ణయ్య వూపిరి పీల్చుకొని చెప్పడం మొదలుపెట్టాడు.

"మన వూరి శిలాపురం ప్రశాంతంగా వుండేది. కులాలు, మతాల పట్టింపు లేకుం డా, గాలికీ, వానకీ, ఎండకీ చలించకుండా రాయిలా వుండేది.

మన మనస్సులో పెడబుద్ధి ప్రవేశించిం ది. మనస్సులో ద్వేషం పెళ్ళున పగిలిన అగ్నిపర్వతపు లావాలా పొంగింది. ఇది మన నాయకులు, మతనాయకులు సువర్ణావకాశం గా భావించారు. అగ్గిని ఎగదోసారు. కొన్ని ఇళ్ళు కాలాయి. కొన్ని శరీరాలు బుగ్గయ్యా యి. వూరు పేరు ఏదో అన్నారు. మీరూ, మేం వేరన్నారు. ఇన్నాళ్ళయింది మనం ఆ దృష్టితో ఒకళ్ళనొకళ్ళం చూడలేదు. పలకరి ంచలేదు. ఇప్పుడెవరో వచ్చి చెప్పాలా? మనందరం ఒకటని. అంటే భేదభావం లేనిది కల్పించడం కాదా?

చినఅప్పారావును ఎవరో చంపేసారు. ఆ దయ్యం నాకు కనుపించింది"

జనం నిశ్శబ్దంగా వింటున్నారు.

మళ్ళీ మొదలుపెట్టాడు కృష్ణయ్య.

"నేను ఎక్కువ చదువుకోలేదు. నాకు మతం గురించి తెలిదు. మనలో చాలామంది కి తెలీదు. ఆకాశం ఎందుకు గర్జిస్తుందో సింహానికి తెలియదు. ఆకాశగర్జనకు కోపం వచ్చి, సింహం ప్రతిగర్జన చేస్తుంది. అది మృగం.

తెలియని వాటి గురించి ఆవేశపడటం మృగ లక్షణం. నా మతం గురించే నాకు తెలీదు. దాని గురించి నేను ఆవేశపడడం ఎందుకు? ఆ మృగంలాగ.

ఎంత గొప్ప మతమైనా నిలిచేది — మహా అయితే అయిదువేల ఏళ్ళే! ప్రతీ మతం మూడువేల ఏళ్ళనాటికే వృద్ధాప్యంలో ప్రవే శిస్తుంది. క్రమంగా నశిస్తుంది. అవసరంలేని ఏ వస్తువైనా నశిస్తుంది.

వరాలివ్వని దేముడిని ఎవరూ కొలవరు. ప్రసాదం పెట్టని కోవెలకు ఆదరణే వుండ దు. సామాన్య మానవుడికి ఆధ్యాత్మికత అర్థంకాదు. తృణమో, పణమో ముట్టచెప్పే దేముడు— మతం కావాలి. అది ఇవ్వనినాడు, లేదని తెలిసిననాడూ, దానివైపు ముఖం చూపించదు మనిషి.

మహాబలమైన వటవృక్షాల్లాటి మతాలే అయిదువేల ఏళ్ళ స్వల్పకాలంలోనే అంతరిం చిపోతున్నాయి. ఇక కులమా? అది వృత్తి. వృత్తి మారినప్పుడు ఇక కులమెక్కడిది?

ముందే చెప్పాను నాది దయ్యం బుద్ధని. నా మనిషి బుద్ధి నాకుంటే, అప్పుడే ఎదిరించేవాడిని — అయిదువేల ఏళ్ళు స్వల్పకాలమంటావా అని. అయితే ఆ దయ్యం చెప్పింది. ఇప్పుడు భూమి వయస్సు 197,30,00,000 సంవత్సరాలు. 39,460 మతాలు పుట్టి అంతరించి వుండా

లి.

జనం అరిచారు — "ఆపవయ్యా! నీ వ్రాకదంపుడు — నీది దయ్యం బుద్ధా — అదేదో గొప్పదన్నట్టు"

"అవును బాబూ! మీరంతా నాకన్నా తెలివైనవాళ్ళు. నేను దయ్యపు బానిసను. నా రూపం మీలాటిదే. నా మనసులో దయ్యం వుంది. అదే చెప్పిస్తూ వుంది. నాకూ అనిపిస్తూ వుంది. దయ్యాలకే కుల మతాల ప్రసక్తి ఉండదు. అదంటే ప్రతీ వాళ్ళకి భయమే. అందుకే అందరూ ఒకటయ్యారు"

కృష్ణయ్య మాటలు కొంత మందికి అర్థమయ్యాయి. కొంతమందికి తికమకగా అనిపించాయి.

అర్థమైన వాళ్లకి అనిపించింది "దయ్యం బుద్ధి, మనకన్నా దొడ్డదని"

*

# దివ్యభారతి లీలలు



సాజిద్ లాంటి బాయ్‌ఫ్రెండ్స్‌డి లెక్కే లేదు! గోవిందా ఎప్పుడూ వెంటపడుతూనే వుంటాడు. ఇక ప్రిత్వీలు, అర్మాన్ కోహ్లీలకు దివ్యభారతే దేవత.

వీళ్ళందరితో బోర్ కొట్టేసిందేమో మన దివ్యబేబికి. జెంటిల్ మ్యాన్ కావాలొచ్చాడు. అంతే వేట మొదలైంది. ఎరగా జాకీ ష్రాఫ్ దివ్యమోజులో పడిపోయాడు. దివ్యభారతి జాకీష్రాఫ్‌లు కలిసి రెండు చిత్రాల్లో వర్క్ చేస్తున్నారు. అదే అవకాశం అనుకుందేమో దివ్య పాప "నీ ఫిజిక్ బావుంది. నువ్వెంతో మ్యాన్లీగా వున్నావు. నీ కసలు పెళ్ళయినట్టే అనిపించదు అంటూ మస్కా కొట్టి చివరగా 'నువ్వంటే నాకు చచ్చేంత ఇష్టం' అని గారాలు, నయగారాలు పోయిందట అమ్మడు.

దాంతో అయిసైపోయిన జాకీష్రాఫ్ దివ్యను తన కార్లో ఎక్కించుకుని మధ్ అయిలాండ్‌కి తీసుకుపోయాట్ట. అక్కడేం జరిగిందో మరి అడక్కండి! బావుండదు!!

కాకపోతే అక్కడ్నుండి వచ్చిన్నుండి దివ్యభారతి జాకీ నామస్మరణ మొదలెట్టిందట అదండీ! దివ్యభారతి రాసలీల..!

—నిహారిక